అడల్ట్స్ ఓన్లీ!

# మంచు తెరలు

పెద్దింటి అశోక్‌కుమార్

కిటికీ తలుపుతెరిచి మామూలుగా ఎదురింటివైపు చూసి ఉలిక్కిపడ్డాను. నా కళ్ళను నేను నమ్మలేనట్టు మరోసారి దృష్టిని సారించాను.

అవును నిజమే! అదే నవ్వు! అవే కళ్ళు! అదే మొహం! అదేరూపం!

కాస్తలావయిందంతే!

సంధ్యా..అంటూ నా పెదాలు అస్పష్టంగా కదిలాయి.

నాలో పెల్లుబికిన ఆవేశం వేడి నిట్టూర్పయి బయటకు వచ్చింది.

సంధ్య ఒకప్పుడు నా కలలరాణి. ఇద్దరం ప్రేమించుకున్నాం. పెళ్ళి చేసుకోవాలనుకున్నాం. చెట్టాపట్టాలేసుకుని సినిమాలకు, షికార్లకు తిరిగాం. ఉత్తరాలు వ్రాసుకున్నాం. రెండు సంవత్సరాలు రెండు క్షణాల్లా గడిపేసాం. ఆమె ప్రేమలోపడి పి.జి.ఎగ్జామ్స్ కూడా సరిగ్గా వ్రాయలేదు నేను.

వేసవి సెలవుల్లో అమ్మ అనారోగ్యంగా ఉందంటే ఇంటికి వెళ్ళి రెండు వారాలుండి తిరిగి వచ్చాను.

ఆరోజు సాయంత్రమే సంధ్యను కలుసుకున్నాను. నన్ను చూడగానే ముద్దులతో ముంచేస్తుందనుకున్నాను. రెండు వారాల విరహాన్ని కౌగిలింతలతో కరిగించి కమ్మని కబుర్లు చెబుతుందనుకున్నాను.

ఆమె చూపు, మాట, ప్రవర్తన, అన్నీ మారిపోయాయి. చావులాంటి కబురును చల్లగా చెప్పి మెల్లగా జారుకుంది.

నన్ను ప్రేమించి, పెళ్ళి చేసుకుంటానని చెప్పి ఇప్పుడిలా మోసం చేస్తావా..? అని నిలదీద్దామంటే ఆమె మళ్ళీ కనిపించలేదు.

ఆమెను మరువలేకపోయాను.

పిచ్చివాడిలా రోడ్లవెంట తిరిగాను. చదువును వదిలిపెట్టాను. వచ్చిన రెండు మూడు పెళ్ళి సంబంధాలను తిరస్కరించాను. నాపై ఎన్నో ఆశలు పెట్టుకుని చదివించిన అమ్మ నాపై బెంగతో కన్నుమూసాకగానీ నాకళ్ళు తెరుచుకోలేదు.

మూడేళ్ళ తర్వాత ఆమెను పూర్తిగా మరిచిపోయి హైదరాబాద్ వచ్చాను. ఒక చిన్న ఉద్యోగం చూసుకున్నాను. జీవితంలో స్థిరపడి పెళ్ళి చేసుకోవాలనుకుంటున్న తరుణంలో, ఇప్పుడు.....ఇలా..మళ్ళీ ప్రత్యక్షమయింది సంధ్య.


నా హృదయంలో మానిపోయిందనుకున్న గాయం మళ్ళీ రేగింది. నా జీవితాన్ని నాశనం చేసిన సంధ్యను ఊరికే వదలకూడదని అప్పటికప్పుడే నిశ్చయించుకున్నాను.

లోపలికి వెళ్ళి రాక్ తెరిచాను. సంధ్య నాకు రాసిన ఉత్తరాలేమైనా మిగిలాయేమోనని వెదికాను. ఒక్కటి కూడా కనిపించలేదు. మేవిద్దరం కలిసి తీయించుకున్న రెండు ఫోటోలు మాత్రం దొరికాయి. ఈ ఫోటోలే నా ఆయుధాలు. సంధ్య కాపురం కూల్చడానికి ఈ ఫోటోలు, వీటి వెనుక 'ఐ లవ్ యు' అని వ్రాసి సంధ్య చేసిన సంతకం చాలనుకున్నాను.

నాకిప్పుడు చాలా ఆనందంగా ఉంది. మనసు గాలిలో తేలిపోతున్నట్లుగా ఉంది. ఫోటోల వైపు కసిగా చూస్తూ కిటికీ దగ్గరికి వెళ్ళి కూర్చున్నాను. ఎదురింటిని ఎవరో కొన్నారని విన్నాను. అది సంధ్య వాళ్ళేనని ఇప్పుడు తెలిసింది.

ఆరోజే ఇంట్లో దిగినట్టున్నారు. రెండు లారీలు సామానుతో ఇంటి ముందు ఆగి ఉన్నాయి.

చూస్తుండగానే ఒక కారు ఇంటిముందు



ఆగింది.

కారులో నుండి ఒక వ్యక్తి దిగాడు. చేతిలో ఏదో లగేజీ ఉంది. ఇంట్లో నుండి పరుగుపరుగున వచ్చి అతడి చేతిలోని లగేజీ అందుకుంది సంధ్య. అతడు ఏదో అంటున్నాడు. ఆమె నవ్వుతుంది. ఇద్దరూ లోపలికి వెళ్ళిపోయారు. అతడు ఆమె భర్తగా గుర్తించాను. సూటులో హుందాగా ఉన్నాడతడు. మళ్ళీ గుర్తు పట్టడానికి వీలుగా అతడిని రెండుమూడుసార్లు పరిశీలనగా చూసాను.

సంధ్యపై ఎలా కక్ష తీర్చుకోవాలో ఆలోచించాను. ఆ రాక్షసి కాపురం కూల్చాలి. అది కుమిలిపోతూ ఉంటే చూసి ఆనందించాలి. తనకు చేసిన ద్రోహానికి అంతకంటే ఎక్కువ శిక్షను అది అనుభవించాలి. తమ కథ అంత చెప్పి ఫోటోలు ఆమె భర్తకు అందజేయాలనుకున్నాను. అంతలోకే నాకొక ఆలోచన వచ్చింది. ఫోటోలను అడ్డుపెట్టుకొని కొన్ని రోజులు సంధ్యను ఏడిపిస్తే...?

## A జోక్స్

**ప్రతిరోజూ**

''పక్కింటి ప్రమీలని ప్రతిరోజూ వాళ్లాయన ఆఫీసుకెళ్లే ముందు ముద్దు పెట్టుకుంటాడండీ! మీరూ వున్నారు. హు.''

''చాల్లే ఊర్కో! నేనలా ప్రతిరోజూ ముద్దు పెట్టుకుంటే ఆవిడూర్కుంటుందా?''

-సుజీవన (సికిందరాబాద్)

**అశ్లీలం**

''మీ సినిమాలో అశ్లీల దృశ్యాలకి తావులేదని చెప్పారు. తీరా చూస్తే హీరోయిన్‌కి వాన పాటలో మరీ పొట్టి పొట్టి డ్రస్సు లేశారేం?''

''అబ్బే అదేం లేదండీ! మేము పొడుగు డ్రస్సులే వేశాం. కాకపోతే వానకి తడిసి షింక్ అయ్యాయంతే''

-పి.వి.మురళీకృష్ణ(హైదరాబాద్)

ఈ ఆలోచన రాగానే నాకు మరింత సంతోషం వేసింది. ఫోటోలు చూపించి ఆమెను ఏడిపించాలి. అలా ఆమె కుమిలి కుమిలి ఏడిస్తే చూసి ఆనందించాలి. మనశ్శాంతి లేకుండా చేయాలి. పెద్ద మొత్తంలో డబ్బును రాబట్టాలి.

అప్పుడు...అప్పుడుగానీ అసలు విషయం ఆమె భర్తకు చెప్పకూడదు. కిటికీలోంచి ఆమె వైపు కసిగా చూస్తూ..సంధ్యా..నీ బ్రతుకు బజారుపాలే అనుకున్నాను.

మరునాడు ఆఫీసుకు సెలవు పెట్టాను. కిటికీ వద్దకు వెళ్ళి కూర్చున్నాను. ఆమె భర్త ఆఫీసుకు వెళ్ళేవరకు వేచి చూసాను. అతడిని కారులో సాగనంపి ఇంట్లోకి వెళ్ళి తలుపేసుకుంది సంధ్య. సిగరెట్‌ను రెండు దమ్ములు పీల్చి కసిగా చెప్పుతో నలిపి బయటకు నడిచాను.

తలుపు తట్టిన ఐదు నిమిషాలకుగానీ తెరుచుకోలేదు. నన్ను చూడగానే షాక్‌కు గురయింది సంధ్య. మొహంలో నెత్తురు చుక్కలేనంతగా పాలిపోయింది. తలుపు తెరవడానికి ఎందుకాలస్యమయిందో ఆమెను చూసాక తెలిసింది. తలంటుస్నానం చేసినట్టుంది. కురుల నుండి నీటి బిందువులు ధారాపాతంలా జారుతూ నైటీని తడుపుతున్నాయి. తడి దేరిన శరీరంపై నైటీ అక్కడక్కడ అతుక్కుని ఎత్తుపల్లాలను స్పష్టీకరిస్తున్నది.

''నమస్తే..గుర్తున్నానా..బహుశా గుర్తులేకపోవచ్చు. ఒక్కసారి గుర్తు చేసుకో. సినిమాలు, షికార్లు, కబుర్లు, కౌగిలింతలు, అన్నీ గుర్తుచేసుకో..'' అంటూ ఆమె వైపు పరిశీలనగా చూసాను. ఆమె పెదవులు అస్పష్టంగా కదులుతున్నాయి. కళ్ళలో నీళ్ళు కమ్ముకుంటున్నాయి. భయంతో శరీరం కంపిస్తుంది.

ఆమెను తోసుకుంటూ వెళ్ళి సోఫాలో కూర్చున్నాను. నిరుత్తరురాలై నన్నే చూస్తుండిపోయింది. అప్పటికీ ఇప్పటికీ అందం పెరిగిందేకానీ తగ్గలేదు. బలంగా కండపట్టి ఎత్తుకు తగిన లావుతో నిగనిగలాడుతుంది. ఒక్కసారిగా నాలో కోరిక చెలరేగింది.

''నన్ను చూసావా..? నిన్ను నమ్ముకున్నందుకు ఎలా మారిపోయానో! నువ్వు మాత్రం ఒళ్ళు చేసావు. నేను ఇలా వస్తానని ఊహించి ఉండవు కదూ. ఇంకా ముందు ముందు ఏం జరుగుతుందో కూడా ఊహించలేవు. ఇప్పుడు నీకాపురం నా చేతుల్లో ఉంది'' కసిగా నవ్వుతూ అన్నాను.

''మోహన్ ప్లీజ్..నా గతాన్ని తవ్వొద్దు. నా కాపురంలో చిచ్చుపెట్టొద్దు. ఎవరైనా చూస్తే బావుండదు. వెళ్ళిపో. మళ్ళీ ఇటు వైపు రాకు. నీకు దండం పెడతాను ప్లీజ్..'' అది భయమో దుఃఖమో ఆమె కంఠం వణుకుతుంది. చేతులు మోడ్చి నావైపు దీనంగా చూసింది.

''నువ్వు రమ్మన్నప్పుడు వచ్చి పొమ్మన్నప్పుడు పోవడానికి నీ నౌకరును కాదు. ఎందుకలా నమ్మించి మోసం చేసావు? నన్నెందుకు వంచించావు? ఈ డబ్బు, హోదా నా దగ్గర లేదనే

# నవ్వు ఔషధమే!



మనిషి జీవితం సమస్యల వలయం అన్నారు. నిజమే- వీటి మూలంగా మనిషి మీద అధిక వత్తిడి పడుతోంది. ఫలితంగా బి.పి.లు, హార్ట్ అటాక్‌లు, అల్సర్లు నేడు ఎక్కువ అవుతున్నాయి. స్ట్రెస్ స్ట్రెయిన్ వల్ల అనారోగ్యానికి కారణమయ్యే ఎన్నో రసాయన పదార్థాలు విడుదల అవుతాయని, డాక్టర్లే చెప్తున్నారు. దీనికి వారు కనుగొన్న ఔషధం 'నవ్వు'. అవునండీ, ఈ టెన్షన్స్ నుంచి విముక్తి చెంది, పది కాలలపాటు ఆరోగ్యాన్ని పదిలంగా కాపాడుకోవాలంటే అతి సులభ మార్గం, ఖర్చులేనిది నవ్వడం, నవ్వించడం. దీనివల్ల వత్తిడి దానితోపాటు రసాయన పదార్థాలు విడుదల కూడా తగ్గుతుంది. అందువల్లనే నేడు లాఫింగ్ క్లబ్‌లు అన్నిచోట్ల వెలుస్తున్నాయి. సో! ఇకనుంచి సమస్య ఏదైనా వస్తే బాధపడటమో, భయపడటమో కాక ఆ టెన్షన్ తగ్గి మీరు సరిగా ఆలోచించగల ప్రశాంతత తెచ్చుకునేవరకు కామిక్స్ పుస్తకాలో లేక జోక్స్ చదువుకోవడమో చేయండి. లేదంటే హాయిగా కార్టూన్ నెట్‌వర్క్ ఉండనే ఉంది.


నవ్వే విధానాన్నిబట్టి ఎదుటి మనిషి స్వభావం కూడా తెలుసుకోవచ్చు. పెద్దగా నవ్వేవారు ఎప్పుడూ చలాకీగా, అందరినీ నవ్వుతూ నవ్విస్తూ ఉంటారు. వీరు ఇతరులను ఎంతగానో ప్రేమిస్తారు. తాము ప్రేమించబడాలని కోరుకుంటారు.

నవ్వేప్పుడు శరీరమంతా కదిలేలా నవ్వేవారు చాలా సున్నిత మనస్కులు. అంతేకాదు ఏదైనాసరే చాలా త్వరగా నిర్ణయం తీసుకోవడం, తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉండటం వీరి నైజం.

పెదవులు విడివడీ విడివడకుండా నవ్వేవారిలో ఆత్మవిశ్వాసం ఎక్కువ. వీరు రొమాంటిక్ వ్యక్తులు కూడా. మిన్ను విరిగి మీద పడ్డా వీరు కంగారు పడరు.

-ఆదెల్ల

కదూ! ఏది నా వద్ద లేదని నన్ను తిరస్కరించావో అది నాకు కావాలి. నీవద్ద నున్న డబ్బు నాకు కావాలి. రెండు రోజులు గడువిస్తున్నాను. రెండు లక్షలు కావాలి. కాదంటే చెప్పు. ఇప్పుడే వెళ్ళి నీవు రాసిన ఉత్తరాలను ఫోటోలను నీ భర్తకు అందజేస్తాను.''




క్షణం పాటు కంపించి పోయింది. ఆ తర్వాత ధైర్యాన్ని కూడగట్టుకుని నన్ను బెదిరించాలని చూసింది. '' నన్ను బ్లాక్ మెయిల్ చేస్తున్నావా..? బయటకు నడువు. లేకుంటే పోలీసులను పిలవాల్సి ఉంటుంది. యూ స్టుపిడ్..''

ఆమె తిట్లకు నాకు కోపం రాలేదు. మరింత కసి పెరిగిపోయింది. విలాసంగా నవ్వుతూ అన్నాను. ''నీ ఇష్టం. ఎలా చేయాలనిపిస్తే అలా చెయ్యి. నాకు మాత్రం రెండు లక్షలు కావాలి. అదీ రెండు రోజుల్లో. కాదంటే నీ కాపురం కూలిపోతుంది. నా జీవితంతో ఆడుకున్నందుకు చెల్లించాల్సిన మూల్యం అది.''

నా మాటల్లోని స్థిరత్వాన్ని గుర్తించాక ఆమెకు భయం పట్టుకున్నట్టుంది. ఏడుస్తూ చెప్పింది. ''జీవితం మీద అవగాహన లేని వయసులో ప్రేమించాను. నాది తప్పే. నన్ను క్షమించి వదిలిపెట్టు. ఎవరి జీవితం వారిది. నా జీవితం నేను బ్రతకాలనుకొంటున్నాను. నీ జీవితం నీ ఇష్టం. నా కాపురం కూలిస్తే నీకేమొస్తుంది చెప్పు''

''మరీ అమాయకంగా మాట్లాడకు. మనమెంత గాఢంగా ప్రేమించుకున్నామో నీకు తెలుసు. నీ మనసు మారినంత తొందరగా నేను మారలేను. నువ్వే జీవితమనుకున్నాను. నువ్వు లేనిదే జీవితం లేదనుకున్నాను. నాకు లేని జీవితం నీకు కూడా ఉండకూడదనుకుంటున్నాను. అంతే! రెండు లక్షలు నీకు లెక్కలోనివి కాదని నాకు తెలుసు. అందుకే రెండురోజులు గడువిచ్చాను. ఏం చేస్తావో నీ ఇష్టం.''

''ఆయనకు తెలీకుండా అంత డబ్బు సర్దడం సాధ్యం కాదు. ప్లీజ్. నన్ను బాధించకు'' అమె వేడుకోలుగా అన్నది.

''చూడు సంధ్యా. నీ మూలాన్నే నేను జీవితంలో అన్నీ కోల్పోయాను. నా జీవితం నాశనమైపోయింది. నేనెంత బాధపడ్డానో నీకు తెలుసా? నీ మూలంగా నా తల్లిని కోల్పోయాను. అది తెలుసా? నేను కోల్పోయిన జీవితాన్ని నాకు తిరిగి ఇవ్వగలవా..ఏడుపును నటించి నన్ను మరోసారి మోసం చేయాలని ప్రయత్నించకు. గుడ్‌బై..రెండురోజులు..గుర్తుందిగా..ఇదే టైంకి..ఇక్కడే..'' అంటూ బయటపడ్డాను.

ఆరోజు తలుపులు వేసుకుని రూంలోనే కూర్చున్నాను.

' గతం మరోసారి కళ్ళముందు కదిలింది.

దుఃఖం ముంచుకొచ్చింది. అమ్మ గుర్తొచ్చింది. కుమిలి కుమిలి ఏడ్చాను. భోజనం చేయాలనిపించలేదు. సాయంత్రం తలుపు చప్పుడైతే తెరిచాను.

ఎదురుగా సంధ్య.

పొద్దంతా ఏడ్చినట్టుంది. కళ్ళు ఎఱ్ఱబడి ఉబికి ఉన్నాయి. చెంపలపై కన్నీటి మరకలు స్పష్టంగా కనబడుతున్నాయి.

గదిలోకి అడుగుపెడుతూనే భయం భయంగా చుట్టూ చూసింది. కొంగుచాటు నుండి ఒక మూటను తీసి నాకు అందిస్తూ గబగబా చెప్పింది. ''ప్లీజ్..నావద్ద ఇవే ఉన్నాయి. నేను చేసింది పెద్ద తప్పే! దాని మూల్యం నేను చెల్లించలేనని తెలుసు. నన్ను వదిలిపెట్టు. ఎక్కడికైనా వెళ్ళిపో. నన్ను రోజూ చంపాలని చూడకు.''

ఆమె పరిస్థితి నాకు ఆనందాన్ని కలిగించింది. నాలో నేను కసిగా నవ్వుకున్నాను. ఆమె తెచ్చిన మూట విప్పి చూసాను. కొంతడబ్బు, బంగారు ఆభరణాలు ఉన్నాయందులో. ఆమె వైపు తీక్షణంగా చూసాను.

''ఇదేంటీ..నేను అడిగింది డబ్బు. నువ్వు ఆభరణాలు తెచ్చావేంటీ? పోలీసు కేసు పెట్టి నన్ను దొంగగా నిరూపించాలనా..?''

''నాకు నా కాపురం ముఖ్యం. నిన్ను పోలీసులకు పట్టిస్తే ఏం జరుగుతుందో నాకు తెలుసు. అంత డబ్బును నేను సమకూర్చలేను. అందుకే నా ఆభరణాలు ఇచ్చాను. ప్లీజ్ మళ్ళీ నాకు కనిపించకు'' అంటూ ఎవరో తరుముకువస్తున్నట్లు వెళ్ళిపోయింది. ఆమె వెళ్ళిపోయాక నేను కసిగా నవ్వుకున్నాను.

మరునాడు ఆమె భర్త ఇంట్లో లేని సమయంలో వెళ్ళి తలుపు తట్టాను. తలుపు తెరుస్తూనే నావైపు ప్రశ్నార్థకంగా చూసింది సంధ్య. నేను కన్నార్పడం కూడా మరిచిపోయి ఆమె వైపే చూస్తుండిపోయాను.

గులాబి రంగు షిఫాన్ చీర, అదే రంగు జాకెట్, జడలో మల్లెపూలు, అందానికి తుదిమెరుగులు దిద్దుకుని మరింత అందంగా తయారైంది. బయటకు వెళ్ళేందుకు రెడీ అయినట్టుంది.

''ఎం..దు..కొ..చ్చా..వ్'' నన్ను చూడగానే వెలవెలపోయిన మొహంతో అతికష్టం మీద గొంతును పెగల్చుకుని అడిగింది.

ఆమె వైపు కాంక్షగా చూసి నవ్వుతూ అన్నాను. ''ముద్దులు మురిపాలు తప్ప నేనెన్నడూ హద్దు మీరలేదు. ఇదే నా చివరి కోరిక. నిన్నొక్కసారి అనుభవించాలనుకుంటున్నాను. తర్వాత నీకు కనిపించకుండా దూరంగా వెళ్ళిపోతాను. కాదంటే నీ ఇష్టం. కాపురం కూలిపోతుంది.''

నావైపు కోపంగా, భయంగా చూసింది, ''ప్లీజ్ మోహన్. ఆయన వస్తారు. వెళ్ళిపో'' అభ్యర్థిస్తున్నట్టుగా అన్నది.

''వస్తేరానీ..నాకేం భయం లేదు. జరిగింది జరిగినట్టుగా చెప్పేస్తాను. అటో ఇటో తేలిపోతుంది.'' నిర్లక్ష్యంగా అన్నాను.


నన్ను బయటకు పంపాలని ఎంతో ప్రయత్నం చేసింది. మొండి పట్టుదలతో అలాగే కూర్చున్నాను.

చివరకు ఒప్పుకుంది.

వారం రోజుల గడువు కోరింది. తన భర్త వైజాగ్ వెళ్ళబోతున్నాడని అతడు వెళ్ళిపోయాక నా కోరిక తీరుస్తానని ఒప్పుకుంది.

ఆమె చేతిని అందుకొని సున్నితంగా నొక్కి వదిలి బయటపడ్డాను. నాలో విజయగర్వం తొణికిసలాడింది.

మరునాడు సంధ్య నా గదిలోకి వచ్చింది. నన్ను బ్రతిమాలింది. నేను పట్టు సడలించలేదు. ఫోటోలు కూడా చూపించాను. నాకు అన్యాయం చేసిన ఆమెను అలా చేయడంలో తప్పులేదనిపించింది. అనుక్షణం నలిగిపోతూ కుమిలికుమిలి ఏడుస్తుంటే నాకు ఆనందం కలుగుతుంది. వారం రోజులు గడువుకోరావు కాబట్టి ఇస్తున్నానని చెప్పాను.




ఆమెను మరింత టెన్షన్‌కు గురి చేయాలనుకున్నాను. వెంటనే ఆమె భర్తతో పరిచయం పెంచుకున్నాను. డబ్బున్నవాడైనా గర్వం లేదు. అందుకే నాతో తొందరగా కలిసిపోయాడు. రెండురోజుల్లోనే అతడితో చనువును పెంచుకున్నాను.


నాకున్న మాటల నేర్పు హ్యూమరస్‌తో అతడిని బాగా ఆకట్టుకున్నాను. అతడిని అతిగా గౌరవించడం మొదలుపెట్టాను.

మూడవ నాడు నన్ను ఇంట్లోకి ఆహ్వా

నించి సంధ్యకు పరిచయం చేసాడు. అప్పుడు దీనాతిదీనంగా పాలిపోయిన మొహంతో ఆమె చూసిన చూపులు నాకు ఎంతో తృప్తినిచ్చాయి.

నవ్వుతూ నవ్విస్తూ అతనితో కాలక్షేపం చేసినంతసేపు బయటకు రాలేదు సంధ్య. ఏదో అనిర్వచనీయమైన ఆనందం కలిగింది నాకు.

నాలుగవ నాడు మందు పార్టీ ఏర్పాటు చేసాను. మొదట ఆయన ఒప్పుకోలేదు. బలవంతం మీద ఒప్పుకున్నాడు. ఇదే చివరిది కావాలని చెప్పాడు.




నాకు నవ్వు పుట్టుకొచ్చింది. నేననాల్సిన మాటలు అతడంటున్నాడనుకున్నాను. నా రూంలో కూర్చుందామంటే ఒప్పుకోలేదు. వారింట్లోనే కూర్చున్నాం. సంధ్య గ్లాసులతో సహా వంటకాలన్నీ అమర్చింది. ఆమెను అలా సాధిస్తున్నందుకు నాకు తృప్తిగా ఉంది. ఈ నాలుగు రోజుల పరిచయంతోనే అతడి మంచి మనసు నాకర్థమైంది. దేవుడులాంటి మనిషికి ద్రోహం చేస్తుంది పాతకి అనుకున్నాను.

పార్టీ ముగిశాక నా రూంకు వస్తూసంధ్యకు మాత్రమే వినపడేట్టుగా ''ఇంకా మూడు రోజులే మిగిలింది. నీ అందాన్ని ఆస్వాదించడానికి'' అంటూ బయట పడ్డాను.

సంధ్యకు దిగులుపట్టుకున్నట్టుంది. జ్వరం వచ్చింది. ఆమె భర్త చెబితే పలకరించి వచ్చాను. ఆనాడు ఇద్దరు కలిసి ఎక్కడికో వెళ్ళిపోయారు. రెండు రోజుల వరకూ రాలేదు. మూడవ నాడు సంధ్య భర్త కలిసాడు. సంధ్య ఆరోగ్యం బాగా లేదని చెబితే వెళ్ళి చూసాను. ఎన్నో రోజుల నుండి అనారోగ్యంతో బాధపడుతున్న పేషంట్‌లా మారిపోయింది. మొదటిసారిగా నేను జాలిపడ్డాను.

''నేను రేపు వైజాగ్ వెళ్ళాలి. అక్కడ మా అమ్మకు కంటి ఆపరేషన్. అమెరికా నుండి డాక్టర్ వస్తున్నాడు. ఆపరేషన్ ఇక్కడ జరిగేదే కాని కొన్ని కారణాల వల్ల అక్కడికి మార్చారు. నాకు తండ్రి లేడు. అన్నీ తానై పెంచిన అమ్మ దుర్భర దారిద్ర్యంతో నా చిన్ననాడే చెట్లపసర్లు వాడి కండ్లు పోగొట్టుకుంది. ఇప్పుడు సంధ్యను ఇలా విడిచి వెళ్ళలేను. అలాగని అమ్మను తీసుకుపోకుండా ఉండలేను. చెప్పుమోహన్..నేనేం చేయాలి..'' దీనంగా అడుగుతున్నాడతడు.

నా నవనాడులు క్రుంగిపోయాయి. తండ్రి లేని నాకు అమ్మ గుర్తొచ్చింది. అమ్మ మరణం గుర్తొచ్చింది. నాలో నేను తర్కించుకున్నాను.

సంధ్య అనారోగ్యానికి కారణం నాకు తెలుసు. ఒక్క సంధ్య మీది కోపంతో నేను ఎందరి జీవితాలను నాశనం చేయబోతున్నానో అర్థమైంది. మరుక్షణం నా మనసు మారిపోయింది.

''మీరేం బెంగపడకండి సార్. రేపటివరకు సంధ్య పూర్తిగా కోలుకుంటుంది. మీరొక్కరే కాదు. ఇద్దరూ వైజాగ్ వెళ్తారు. మీ అమ్మగారికి కూడా ఆపరేషన్ సక్సెస్ అవుతుంది.'' సంధ్యకు వినిపించేట్టుగా అన్నాను.

నాలోని మూర్ఖపు ఆలోచనలు పూర్తిగా కరిగిపోయాయి.